RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 378 | 16 శనివారం మే 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--



## నా పేరు వాడొద్దు...

### కోర్టును ఆశ్రయించిన బండి సంజయ్

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. పోక్సో కేసులో భవిష్యత్తులో తన పేరును వాడకుండా చూడాలని పిటిషన్ వేశారు. అలాగే తన పేరుతో ఇప్పటి వరకు వాడిన వీడియోలను తొలగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కుమారుడిపై నమోదైన కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, కాబట్టి ఈ వివాదంలో తన పేరును ఎక్కడా ఉపయోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఇదిలా ఉండగా, బండి భగీరథ్ కేసులో బాలిక వివరాలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం కావడంపై కేసు నమోదైంది. బాలిక ఫొటోలు, వీడియోలు, తల్లిదండ్రుల వివరాల ప్రసారంపై కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ ఫిర్యాదు మేరకు సోషల్ మీడియా ఖాతాల నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపారు.

## బండి సంజయ్ కిందిస్థాయి నుంచి వచ్చారు,

# కుమారుడి కారణంగా తలవంపులు

### : సీఎం రేవంత్ రెడ్డి



- బండి భగీరథ్ పారిపోవడం తప్పన్న ముఖ్యమంత్రి
- బండి సంజయ్ బాధ్యత తీసుకుని కుమారుడిని అప్పగించాలని సూచన
- ఈ కేసులో ఎవరిది తప్పో విచారణలో తేలుతుందన్న రేవంత్ రెడ్డి

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కిందిస్థాయి నుంచి పైకి వచ్చారని, కుమారుడి కారణంగా ఆయనకు తలవంపులు వచ్చాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసుపై ముఖ్యమంత్రి స్పందించారు. బండి భగీరథ్ పారిపోవడం తప్పని స్పష్టం చేశారు. బండి సంజయ్ బాధ్యత తీసుకుని తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలని సూచించారు.అలా చేస్తే బండి సంజయ్ గౌరవం మరింత పెరుగుతుందని వ్యాఖ్యానించారు. ఎలాంటి కేసులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని, పారిపోతే సమస్యలకు పరిష్కారం దొరకదని ఆయన అన్నారు. తప్పయినా, ఒప్పయినా మొదట నిలబడి సమాధానం చెప్పగలగాలని అన్నారు. తక్షణమే కుమారుడిని పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని సూచించారు. ఈ కేసులో ఎవరిది తప్పో విచారణలో తేలుతుందని పేర్కొన్నారు.

## వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లోనే నీట్ యూజీ


### : కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్



దేశవ్యాప్తంగా వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ యూజీ (చీజుజు ఖ+) పరీక్షా విధానంలో కేంద్ర ప్రభుత్వం కీలక సంస్కరణను ప్రకటించింది. వచ్చే ఏడాది నుంచి ఈ పరీక్షను పూర్తిగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. జాతీయ ప్రవేశ పరీక్షల వ్యవస్థలో ఇది ఒక ప్రధాన సంస్కరణగా నిలవనుంది. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పేపర్ లీకేజీ కారణంగా రద్దు చేసిన నీట్ యూజీ 2026 పరీక్షను తిరిగి జూన్ 21న నిర్వహించనున్నట్లు ధ్రువీకరించారు. దీనికి సంబంధించిన అడ్మిట్ కార్డులను జూన్ 14 నాటికి జారీ చేస్తామని తెలిపారు. మే 3న పరీక్ష నిర్వహించగా, మే 7న "గెస్ పేపర్" గురించి ఆందోళనలు వ్యక్తమయ్యాయని, కొద్ది రోజుల్లోనే పేపర్ లీక్ అయినట్లు అధికారులు నిర్ధారించారని ఆయన వివరించారు."లీకేజీ వాస్తవమని తేలిన వెంటనే, విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకూడదని నిర్ణయించుకుని మే 12న పరీక్షను రద్దు చేశాం" అని ప్రధాన్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో అవకతవకలను, అసాంఘిక శక్తులను ఏమాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ పేపర్ లీకేజీ ఘటనపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) తో లోతైన విచారణ జరిపిస్తామని, దీని మూలాలను కనుగొనాలని ఏజెన్సీలను ఆదేశించినట్లు చెప్పారు. "కష్టపడి చదివే విద్యార్థుల సీట్లను ఏ మాఫియా కూడా లాక్కోవడానికి వీల్లేదు. విద్యార్థుల నమ్మకమే మాకు అత్యంత ముఖ్యం" అని ఆయన అన్నారు.గతంలో ఇలాంటి సంఘటనల నేపథ్యంలోనే రాధాకృష్ణన్ కమిటీని ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఆ కమిటీ సిఫార్సులను అమలు చేసినప్పటికీ, పరీక్షల నిర్వహణలో లోపం జరిగిందని అంగీకరించారు. సుప్రీంకోర్టు సిఫార్సు మేరకు ఏర్పాటైన ఎన్‌టీఏలో నిరంతర సంస్కరణలు జరుగుతున్నాయని, 'జీరో-ఎర్రర్' పరీక్షల నిర్వహణకు వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.రద్దయిన పరీక్షకు హాజరైన అభ్యర్థులకు వారి పరీక్ష ఫీజును తిరిగి వాపసు ఇస్తామని, త్వరలో నిర్వహించే రీ-ఎగ్జామ్‌ను ఉచితంగా నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం పరీక్షకు వారం రోజుల ముందు తమకు నచ్చిన పరీక్షా నగరాన్ని ఎంచుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వీలైనంత వరకు రవాణా సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.

## నీట్ రీ-ఎగ్జామ్ తేదీ ఖరారు..

### జూన్ 21న మళ్లీ పరీక్ష



దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్న నీట్ యూజీ (చీజుజు-ఖ+) 2026 రీ-ఎగ్జామినేషన్ తేదీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఖరారు చేసింది. జూన్ 21న ఈ పరీక్షను తిరిగి నిర్వహించనున్నట్టు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా ఎన్టీఏ వెల్లడించింది.భారత ప్రభుత్వ ఆమోదంతోనే నీట్ యూజీ-2026 రీ-ఎగ్జామ్‌ను జూన్ 21న నిర్వహించాలని నిర్ణయించినట్టు ఎన్టీఏ తన పోస్ట్‌లో స్పష్టం చేసింది. "నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, నీట్ (యూజీ) 2026 రీ-ఎగ్జామినేషన్‌ను 2026, జూన్ 21న (ఆదివారం నాడు) నిర్వహించాలని నిర్ణయించింది" అని తెలిపింది. గతంలో జరిగిన నీట్ యూజీ-2026 పరీక్ష రద్దు కావడంతో లక్షలాది మంది వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తాజా ప్రకటనతో వారి ఉత్కంఠకు తెరపడింది. పరీక్షకు సంబంధించిన ఖచ్చితమైన, ప్రామాణిక సమాచారం కోసం కేవలం తమ అధికారిక కమ్యూనికేషన్ ఛానళ్లను మాత్రమే విశ్వసించాలని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎన్టీఏ సూచించింది. పరీక్షకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా ప్రశ్నలు ఉంటే అవవ్-బస్త్రఏత్ఖ.ఖఎ.అఅ అనే ఈమెయిల్ ద్వారా గానీ, 011-40759000, 011-69227700 హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా గానీ సంప్రదించవచ్చని ఎన్టీఏ తెలియజేసింది.

## ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప నాయకుడు,

# కానీ!

### : కవిత ఆసక్తికర వ్యాఖ్య




ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప వ్యక్తి అని, అందులో ఎవరికీ అనుమానాలు లేవని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కానీ ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలకు క్రమంగా దూరమయ్యారని అన్నారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పరిపాలన కాలంలో కేసీఆర్ ఒక యంత్రంలా మాత్రమే పనిచేశారని అన్నారు. అందువల్లే ఆయనకు ప్రజల భావోద్వేగాలు అర్థం కాలేదని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ అధినేతగా ఆయన ఎంతో కఠినంగా ఉండేవారని అన్నారు. కన్నబిడ్డగా సమస్యలు చెప్పుకునే అవకాశం తనకే ఇవ్వలేదని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకే అందుబాటులో లేని వ్యక్తి, ఇక సామాన్య ప్రజల కష్టాలను ఎలా వింటారని ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడి నుంచి ఒక యంత్రం లాంటి ముఖ్యమంత్రిగా మారిన తీరే ప్రస్తుత రాజకీయ పరిణామాలకు కారణమని అన్నారు.

## మెట్రోలో సాధారణ ప్రయాణికుడిలా తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు

- ప్రజా రవాణా వినియోగంపై అవగాహన కల్పించేందుకు మెట్రోలో పయనం
- ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని విన్నపం
- ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని పిలుపు




## పసిడి ప్రియులకు ఊరట..



### భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

ఇటీవల పరుగులు పెడుతున్న బంగారం ధరల జోరుకు బ్రేక్ పడింది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితులు, కేంద్రం దిగుమతి సుంకాలను పెంచడం వంటి కారణాలతో శుక్రవారం దేశీయ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. కొనుగోలుదారులకు ఇది కాస్త ఊరటనిచ్చే విషయమనే చెప్పాలి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ అందించిన సమాచారం ప్రకారం ఈరోజు (మే 15) ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.2,240 తగ్గి రూ.1,60,090 వద్దకు చేరింది. ఇక, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర కూడా రూ.2,050 తగ్గి రూ.1,46,750 వద్ద ట్రేడ్ అవుతోంది. బంగారం బాటలోనే వెండి కూడా పయనించింది. కిలో వెండి ధరపై ఏకంగా రూ.10,000 కోత పడటంతో ప్రస్తుతం రూ.3.05 లక్షల వద్ద కొనసాగుతోంది. దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,60,090గా ఉండగా, ఢిల్లీలో రూ.1,60,240గా ఉంది. చెన్నైలో మాత్రం కాస్త ఎక్కువగా రూ.1,63,390 వద్ద ట్రేడవుతోంది. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రధాన నగరాల్లోనూ కిలో వెండి ధర రూ.3.05 లక్షల వద్దనే కొనసాగుతోంది. నిన్నటితో పోలిస్తే దేశవ్యాప్తంగా పసిడి, వెండి ధరల్లో భారీ తగ్గుదల నమోదైంది.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# 20న మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వండి

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి

## తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్

హైదరాబాద్, మే 15: దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20వ తేదీన ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చేపట్టిన దేశ వ్యాప్త బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు డాక్టర్ గీసూలాల్ జైన్ తెలిపారు. మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వాలని, పార్లమెంట్ లో తమ సమస్యను ప్రస్తావించి పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ శుక్రవారం పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. కెమిస్ట్స్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అపోలో ఫార్మసీ మేనేజింగ్ డైరెక్టర్ శోభనారెడ్డి తో మాట్లాడి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నగరం లోని మెడికల్ షాపులను మూసివేసి బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇ-ఫార్మసీ, ధరల సమస్యను పరిష్కరించి, కెమిస్టులు, రోగుల భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్,



సంజయ్ కుమార్ మోడీ, ఆనంద్ కుమార్ గౌడ్, వికాస్ అగర్వాల్, సుధీర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై భారాలే మోదీ పాలన ఫలితం.. కాంగ్రెస్ పాలనే దేశానికి దారి

## ఎన్నికలు పూర్తయ్యాకే ధరల షాక్.. కేంద్రంపై ఎమ్మెల్యే మల్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 15:-
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత పదేళ్లుగా అమలవుతున్న విధానాలు సామాన్య ప్రజల జీవితాలను మరింత కష్టాల్లోకి నెట్టేశాయని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చి, అనంతరం ధరల భారం మోపడం కేంద్ర ప్రభుత్వానికి అలవాటైందని ఆరోపించారు. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ ధరలను ఎన్నికలు ముగిసిన వెంటనే పెంచడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోందని, దీనికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలే కారణమని మల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలు బంగారం కొనొద్దు, ఖర్చులు తగ్గించండి, వాహనాల వినియోగం తగ్గించండి అంటూ సూచనలు చేయడం కంటే, పరిస్థితి ఎందుకు ఈ స్థాయికి చేరిందో ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశం గతంలో తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, అప్పటి నాయకత్వం తీసుకున్న సంస్కరణల వల్లే భారత ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుందని గుర్తుచేశారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పేదల సంక్షేమ పథకాలను బలహీనపరుస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రాలపై ఆర్థిక భారం పెంచుతూ, సంక్షేమ కార్యక్రమాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులు



చూస్తే ప్రజలకు కాంగ్రెస్ పాలన అవసరం ఎంత ముఖ్యమో స్పష్టమవుతోందని మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు.

# అంబులెన్స్‌లోనే విజయవంతమైన ప్రసవం

## 108 సిబ్బంది అప్రమత్తతతో తల్లి, పసికందు సురక్షితం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 15 :-
ఇబ్రహీంపట్నం మండలంలో 108 అత్యవసర సేవా సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఓ గర్భిణికి అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం జరిగి తల్లి, శిశువు క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, అత్యవసర పరిస్థితుల్లో 108 సేవల ప్రాధాన్యత మరోసారి వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని చర్ల పటేల్ గూడెం గ్రామానికి చెందిన సుష్మ అనే గర్భిణికి అకస్మాత్తుగా తీవ్ర పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది వేగంగా స్పందించి గ్రామానికి చేరుకుని గర్భిణిని చికిత్స నిమిత్తం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించడం ప్రారంభించారు. అయితే మార్గమధ్యంలో శేరిగూడెం సమీపానికి చేరుకునే సరికి ప్రసవ వేదనలు మరింత పెరగడంతో పరిస్థితిని అంచనా వేసిన (ఈ ఎం టి) భాస్కర్ నవీన్ చాకచక్యంగా వ్యవహరించారు. అవసరమైన వైద్య జాగ్రత్తలు తీసుకుంటూ అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం తల్లి, శిశువు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన సిబ్బంది ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు నిర్ధారించి, తదుపరి వైద్య పరీక్షలు మరియు పర్యవేక్షణ కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అత్యవసర సమయంలో ధైర్యంగా స్పందించి సురక్షిత ప్రసవం నిర్వహించిన 108 సిబ్బంది జుమీ భాస్కర్ నవీన్ సేవలను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ప్రశంసించారు.



గ్రామీణ ప్రాంతాల్లో 108 సేవలు ప్రజలకు ప్రాణాధారంగా నిలుస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ మెటర్నిటీ దవాఖానాకు రూ.38 లక్షల విలువైన వైద్య వినియోగ వస్తువుల అందజేత

## – సేవా సంస్థల సహకారం ప్రభుత్వ ఆసుపత్రులకు ఎంతో అవసరం,

## – ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,

హనుమకొండలోని ప్రభుత్వ మెటర్నిటీ దవాఖానాకు బన్ను ఆరోగ్య సేవ సొసైటీ ఆధ్వర్యంలో రూ.38 లక్షల విలువైన వైద్య వినియోగ వస్తువులు మరియు అవసరమైన వైద్య సామగ్రిని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో సేవా దృక్పథంతో ముందుకు వచ్చే దాతలు, సేవా సంస్థలు మరింతగా పెరగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ దవాఖానలకు సేవా సంస్థల సహకారం ఎంతో అవసరమని, ముఖ్యంగా తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి డొనేషన్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సేవా సంస్థలు అందిస్తున్న సహకారం వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (ఐవీ&ఎూ) డాక్టర్ అప్పయ్య గారు మాట్లాడుతూ, ప్రభుత్వ మెటర్నిటీ దవాఖానాలో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో గర్భిణీలు మరియు శిశువులకు వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఇలాంటి సమయంలో బన్ను ఆరోగ్య సేవ సొసైటీ అందజేసిన వైద్య వినియోగ వస్తువులు ఆసుపత్రి సేవల విస్తరణకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సామాజిక సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. బన్ను ఆరోగ్య సేవ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు గారు మాట్లాడుతూ, పేద మరియు అవసరమైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సొసైటీ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రభుత్వ దవాఖానలకు అవసరమైన వైద్య పరికరాలు, వినియోగ వస్తువులు అందించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన చికిత్స అందేలా సహకరిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆరోగ్య రంగంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు. ప్రభుత్వ మెటర్నిటీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి గారు మాట్లాడుతూ, ఆసుపత్రికి అందించిన వైద్య సామగ్రి రోగులకు మెరుగైన సేవలు అందించడంలో ఎంతో ఉపయోగపడుతుందని




తెలిపారు. సొసైటీ ప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న జనరిక్ మెడికల్ హాల్ ని శాసనసభ్యులు , అధికారులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో బన్ను ఆరోగ్య సేవ సొసైటీ అధ్యక్షుడు వీరమల్లు చంద్రజిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. కిరణ్ కుమారి, మేనేజర్ నీతా, మాజీ కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, బోడ డిన్నా, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, సేవా సంస్థ ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొంగర రాధ చౌదరి పుట్టినరోజు వేడుకలు



చంపాపేట: మే 15 (హైదరాబాద్ ఎస్టేట్ )
శశాంక్ అవెన్యూ ప్రయివేట్ లిమిటెడ్ డైరెక్టర్ కొంగర శ్రీ రాధా చౌదరి పుట్టిన రోజూ వేడుకలు చంపాపేట లో ఘనంగా జరిగాయి. హైదరాబాద్ లో చిన్న రియల్ ఎస్టేట్ వ్యాపారిగా జీవితాన్ని ప్రారంభించిన రాధ చౌదరి అనతి కాలంలోనే తన వ్యాపార సామ్రాజ్యాన్ని భాగ్యనగరం నలు దిక్కుల వ్యాపింపజేశారు. అనేక వెంచర్ల ద్వారా ఓపెన్ ప్లాట్స్ ను, నిర్మాణ రంగం లో అతి తక్కువ ధరల్లో సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ప్లాట్స్ ను అందించారు. హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమెను బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్మిక విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జూపల్లి శ్రీనివాస్ షాలువాలతో సన్మానించి, పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో రాధా చౌదరి మహిళా మండలి సభ్యులు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని రాధా చౌదరి కి శుభాకాంక్షలు తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత జూన్ 2న ప్రారంభం

## గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు : మంత్రి పొంగులేటి




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 15:-
రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలిపారు. జూన్ 2న ఆదిలాబాద్ జిల్లా నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.
ఇప్పటికే తొలి విడతలో 3 లక్షలకు పైగా ఇండ్లు మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల ఇండ్లకు గ్రౌండింగ్ పూర్తైందని, 50 వేల గృహప్రవేశాలు కూడా జరిగాయని చెప్పారు. మరో రెండు లక్షలకు పైగా ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ఐటిడిఎ ప్రాంతాలకు అదనపు ఇండ్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. పేదలకు 5 లక్షల రూపాయల వంద శాతం సబ్సిడీతో ఇల్లు నిర్మాణ సహాయం అందిస్తున్న ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో రెవెన్యూఫారెస్ట్ భూ సరిహద్దు వివాదాల పరిష్కారానికి జాయింట్ సర్వే నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే 2బీహెచ్‌కే ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.

# నీట్ పేపర్ లీకేజ్ ఘటనకు సంబంధించిన కారకులు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలి

**–చేరాల వంశీ,బీసీ విద్యార్థి జేఏసీ, జాతీయ విద్యార్థి సమైఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఓయు**

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఓయూ విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి పాల్గొనటం జరిగింది . ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి, ాాxాదీజూూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల మధు యాదవ్, ఓయూ ఎం ఎస్ యు ఐ నాయకులు ఆవుల శ్రీధర్, సురేందర్, ఎంబీసీ ఫోరమ్ అధ్యక్షులు అశ్వన్, ఓయూ విద్యార్థి నాయకులు ప్రభాకర్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శాయంపేట మండలంలోని జెడ్ పి ఎస్ ఎస్ బాలికల పాఠశాలకు సంబంధించిన 2001-2002 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం వరంగల్ లోని కొత్త వాడ కెమిస్ట్రీ భవన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 6 నుంచి 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిలలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్యారాణి, రేవతి, పద్మ, శశికళ, సుధారాణి పూర్వ విద్యార్థులు హైమావతి, వనిత, సునీత ,వీణ, స్వాతి ,మమత తదితరులు పాల్గొన్నారు

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
16 శనివారం మే 2026

## అధికారులు అంకితభావంతో పనిచేయాలి

### – వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,



స్టేషన్ అధికారులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని వరంగల్ సిపి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ ఆదేశాల మేరకు హసన్ పర్తి, కాజీపేట పోలీస్ స్టేషన్ల నూతన ఇన్స్పెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్లు మహేందర్, శ్యాంసుందర్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను సిపి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజాయితీతో విధులు నిర్వహిస్తూ, బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, పోలీస్ స్టేషన్లో న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితులకు కలిగించాలని పోలీస్ కమిషనర్ నూతన ఇన్స్ స్పెక్టర్ల కు దిశా నిర్దేశం చేశారు.

## ప్రజలు మెచ్చిన నాయకుడు = దేశపాగ నరసింహ

### ప్రజలు మెచ్చిన నాయకుడు ఇచ్చిన మాట తప్పని సేవకుడు = సర్పంచ్ దేశపాగ నరసింహ

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 15:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో.. ఈ మధ్యకాలంలో చాలామంది మహిళలకు అలాగే పురుషులకు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి పుస్తే మెట్టెలు ఇచ్చి ప్రజలలో ఒక్కడిగా నిలిచాడు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తూ గ్రామంలో ఎలాంటి సమస్యలున్న అడిగిన వెంటనే స్పందిస్తున్న సర్పంచ్.. కల్వకుల్ కిరణ్ కు పుస్తె మెట్టెలు కానుకగా బహుకరించడం జరిగింది అదేవిధంగా సంఘం మైసయ్య కు పుస్తెమెట్టలు కానుకగా బహుకరించడం జరిగింది ఈ విధంగా గ్రామంలో చాలా మందికి ఇవ్వడం ఇవ్వడంతో.. గ్రామస్తులు ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలియజేశారు. అందుబాటులో ఉన్న లేకున్నా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పుస్తె మెట్టెలు అందజేయడం జరిగింది సర్పంచ్ నరసింహ ఆధ్వర్యంలో.. ఉప సర్పంచ్ షేక్ ఎజాస్ కాశకోని జగదీష్ గౌడ్ దంపతులు మాజీ వార్డు సభ్యులు మరియు కల్వకోల్ జంగయ్య కల్వకోల్ మహేందర్ 4వ వార్డు నెంబర్ గోరి చంద్రయ్య కర్రే సత్తయ్య హబీబ్ సమక్షంలో ఈ యొక్క పుస్తెమెట్టెలు అందజేయడం అని ఈ సందర్భంగా పత్రిక విలేకరులకు తెలియజేశారు





## చట్టం ఎవరికి చుట్టం కాదు

### – బండి సంజయ్‌పై విమర్శలు సరికావు...

### – రాజకీయ కక్షతోనే ఆరోపణలు,

### – బిజెపి నాయకులు లాడే శివ,



చట్టం ఎవరికి చుట్టం కాదని నమ్మే నాయకుడు బండి సంజయ్ అని, అలాంటి వ్యక్తిని విమర్శించడం భావ్యం కాదని భూపాలపల్లి జిల్లా బీజేపీ నాయకుడు లాడే శివ పేర్కొన్నారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.లాడే శివ మాట్లాడుతూ, బండి సంజయ్ ఎదుగుదలను ఓర్వలేని కొందరు పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయనను నేరుగా ఎదుర్కోలేని వారు కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కోర్టు ఎవరినీ దోషిగా తేల్చకముందే రాజకీయ కక్షతో విమర్శలు చేయడం సరికాదన్నారు. ఒకవేళ ఎవరైనా తప్పు చేసి ఉంటే చట్ట ప్రకారమే చర్యలు తీసుకోవాలని, చట్టం ముందు అందరూ సమానమేనని తెలిపారు. రాష్ట్రంలో బండి సంజయ్ బలమైన నాయకుడిగా ఎదుగుతున్న నేపథ్యంలో కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

## చదువుకున్నోడికి చావు దెబ్బ

### = నీట్ కుంభకోణం పై యువజన కాంగ్రెస్ సమర శంఖం

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 15:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో... కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి, ఆధ్వర్యంలో....మహేశ్వరం మండల కేంద్రంలో భారీ నిరసన చేపట్టిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ల దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది..గత 10ఏళ్ల మోడీ హయాంలో దాదాపుగా 89 సార్లు పేపర్ లీకులు జరిగాయి,48 సార్లు రి ఎగ్జామ్స్ నిర్వహించాల్సి వచ్చింది,నీట్ పరీక్ష రద్దు కావడం వలన దేశవ్యాప్తంగా 22 లక్షల 12 వేల మంది విద్యార్థుల జీవితాలు అంధకారంలో పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు,అదేవిధంగా పరీక్ష నిర్వహిణలో విఫలమైనందుకు ప్రధాని మోడీ,విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి,లీకేజీకి కారణమైన లీకేజీ వీరుల పై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలి,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు సుభాన్ యాదవ్, ఉప్పుగడ్డ తాండ సర్పంచ్ రాజు నాయక్, గంగారం తండా సర్పంచ్ దేవేందర్, కోళ్ల పడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్, మహేశ్వరం నియోజకవర్గ నాయకులు సందీప్, వరుణ్, కాకి ఈశ్వర్, ఆవుల యాదయ్య అలె కుమార్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు లాజర్, సుభాష్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకాష్,రాఘవేందర్, శ్రీశైలం, యాదగిరి, శివ,రాజు, నాగేందర్ మండల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల పెద్దలు పాల్గొనున్నారు..



## పత్తిపాకలో ఘనంగా "బడిబాట" కార్యక్రమం




హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ గజ్జి ఐలయ్య ఉపసర్పంచ్ తుడుం రాజు హాజరై వారు మాట్లాడుతూ గ్రామంలోని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి వేల ఫీజులు కట్టి అప్పుల పాలు కావద్దని మన ఊరి బడిని మనమే కాపాడుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ రమేష్ ప్రధానోపాధ్యాయులు మాధవి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు అనిత, విజయ,సోంబాబు రఘు, విజయ్, శ్రీనివాస్, అంజని, చానుపాషా, కిరణ్మయి విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర కేబినెట్ సమావేశం..

### – పొదుపుపై ప్రధాని మోదీ చర్చ,



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు కేంద్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పశ్చిమాసియా సంక్షోభం, పెరుగుతున్న గ్లోబల్ ఆయిల్ ధరలు, భారత్ ఫారిన్ ఎక్స్చేంజ్ రిజర్వులపై ప్రభావం పరిస్థితుల మధ్య జరుగుతోంది.

ప్రధాని మోదీ ఇటీవల చేసిన ఇంధన సంరక్షణ, వర్క్ ఫ్రమ్ హోమ్ (ఔఖీఎ), ఆన్‌లైన్ క్లాసులు, బంగారం కొనుగోళ్ల వాయిదా వంటి సూచనలపై అధికారికంగా చర్చించి, సంబంధిత కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.బి

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రజలను వంట నూనెలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ వాడకం తగ్గించుకోవాలనీ, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, మెట్రో, కార్ పూలింగ్ వాడాలనీ, విద్యుత్ వాహనాలు (జుఎం), రైల్వే ద్వారా సరుకు రవాణా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కోవిడ్ కాలంలో వాడిన వర్క్ ఫ్రమ్ హోమ్, వర్చువల్ మీటింగ్స్, ఆన్‌లైన్ క్లాసులను మళ్లీ అమలు చేయాలని సూచించారు. అనవసర విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలనీ, ఒక సంవత్సరం బంగారం కొనుగోళ్లు వాయిదా వేయాలనీ, స్వదేశీ ఉత్పత్తులు వాడాలని ఆయన అభ్యర్థించారు. ఇవి దేశ ఆర్థిక స్థిరత్వం, విదేశీ మారక నిల్వలను కాపాడుకోవడం కోసం అవసరమని స్పష్టం చేశారు.

– కేబినెట్ సమావేశంలో

మనీకంట్రోల్ ప్రకారం, ఈ సమావేశంలో ఇంధన సంరక్షణ చర్యలు, ఔఖీఎ అడ్వైజరీలు, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, సప్లై చైన్ సంరక్షణపై చర్చ జరగవచ్చు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఇన్‌ఫార్మల్ ఎంపవర్డ్ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (×+శీవీ) ఇప్పటికే మారిటైమ్ సెక్యూరిటీ, ఎనర్జీ సప్లైలపై సమీక్ష చేసింది. కేబినెట్ ఈ చర్చలను ముందుకు తీసుకెళ్లి, సంబంధిత డిపార్ట్‌మెంట్లకు ఆదేశాలు జారీ చేయవచ్చు. ఇంధన ధరల పెరుగుదల, ధరల సర్దుబాటు, హైబ్రిడ్ వర్క్ పాలసీలపై కూడా నిర్ణయాలు రావచ్చని అంచనాలు ఉన్నాయి.

భారత్ తన ఆయిల్ అవసరాలలో 85–90% దిగుమతి చేసుకుంటోంది. ఇరాన్, అమెరికా సంక్షోభంబి కారణంగా ప్రపంచ చమురు ధరలు పెరిగి, దేశ దిగుమతి బిల్లు, బిరూపాయి విలువపై ఒత్తిడి పెరిగింది. ప్రధాని సూచనల ద్వారా ప్రజలు ఇంధన వాడకం తగ్గిస్తే, బిలియన్ల డాలర్లు సేవ్ అవుతాయని అంచనా. రైల్వే, మెట్రో, జుఎం ప్రోత్సాహం ద్వారా వాయు కాలుష్యం కూడా తగ్గుతుంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ దిశగా మరో అడుగు అంటున్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ ఆఫీసుల్లో ఔఖీఎ/హైబ్రిడ్ మోడల్‌ను ప్రోత్సహించే గైడ్‌లైన్స్.బి

- స్కూళ్లు, కాలేజీల్లో ఆన్‌లైన్ క్లాసుల ప్రోత్సాహం.
- ఇంధన సంరక్షణ కోసం పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లు చేపట్టడం
- ఎక్స్‌పోర్ట్ ప్రోత్సాహం, దిగుమతులు తగ్గించే చర్యలు.
- ఎనర్జీ సెక్యూరిటీ, సప్లై చైన్‌పై సమీక్ష.

ప్రజల ప్రతిస్పందన, డిబేట్: ప్రధాని సూచనలకు అనుకూల, ప్రతికూల ప్రతిస్పందనలు వచ్చాయి. ఐటీ, కార్పొరేట్ సెక్టర్‌లో ఔఖీఎ సాధ్యమని ఒక వర్గం మద్దతు తెలుపుతుంటే, మరో వర్గం ఆఫీస్ వర్క్‌కి ప్రాధాన్యం ఇవ్వాలని వాదిస్తోంది. కొందరు ఉద్యోగులు ఒక సంవత్సరం ఔఖీఎ కోసం ఎ=కు మెయిల్స్ పంపుతున్నారు. ఇది దేశవ్యాప్త చర్చనీయాంశమైంది. బంగారం, విదేశీ ప్రయాణాలు, వెజిటబుల్ ఆయిల్, ఎరువులు వంటి దిగుమతులపై కూడా ఆంక్షలు లేదా ప్రోత్సాహాలు రావచ్చు.బిశ్రీ

ఈ కేబినెట్ సమావేశం.. భారత్ ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడంలో కీలకమవుతుంది. ప్రజలందరూ ప్రధాని పిలుపును ఆచరణలో పెట్టడం ద్వారా దేశానికి మద్దతు ఇవ్వాలని కేంద్రం చెబుతోంది. జాతీయ హితం కోసం అందరి సహకారం అవసరం,

## నీట్ పరీక్ష నిర్వహణ లో సమూల మార్పులు తీసుకురావాలి

### – ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు,మడికొండ రఘుపతి,



మే 3 న నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్న పత్రం లీకేజీ ఉదంతం నీట్ బస్త్ర పరీక్ష నిర్వహణ వ్యవస్థాగత వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి అని ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి అన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్ష వ్రాసి ఉన్నారు ఇందులో లక్షలాది మంది పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కోచింగ్ సెంటర్ల లో వేల రూపాయలు వెచ్చించి నిద్రాహారాలు మాని చదివిన వారు ఉన్నారు వీళ్ళు కాబోయే డాక్టర్ లు కలలు కన్నారు ఈ నేపథ్యం లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కొందరూ సంపన్న ధనిక వర్గాల కార్పోరేట్ శక్తులు వ్యక్తులు పరీక్షా నిర్వహణ ఉద్యోగుల తో ఏకమై పేపర్ నిర్వహణ అక్రమార్కుల తో పేపర్ లీకేజీల వ్యవహారం నడిపించి అర్హత లేని వ్యక్తుల కు మెడికల్ సీట్లు కట్టబెట్టడం మూలంగా సమాజానకి వైద్య వ్యవస్థకే ప్రమాదం అని రఘుపతి అన్నారు.మళ్ళీ నీట్ పరీక్ష నిర్వహణ కు 22 లక్షల మంది విద్యార్థులు కు ఫీజు రీఫండ్ ఇచ్చిన రీ ఎగ్జామ్ కు ఫీజు లేకపోయినా మళ్ళీ దేశవ్యాప్తంగా నిర్వహించే పరీక్ష కేంద్రాలకు సెక్యూరిటీ కీ ఇంకా నిర్వహణ కు కోట్లల్లో ఖర్చు అవుతుంది ఈ భారం మళ్లీ సామాన్య పేద ప్రజలమీదే కదా పడేది అని మడికొండ రఘుపతి ప్రశ్నించారు పదవ తరగతి ప్రశ్న పత్రం నుండి మొదలుకొని నీట్ యు జి వరకు పశ్న పాత్రలు లీకు అవుతూనే ఉన్నాయనారు , రాబోయే రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం తో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు.

## మెట్రోలో సాధారణ ప్రయాణికుడిలా తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు హైదరాబాద్ మెట్రోలో సాధారణ ప్రయాణికుడిలా ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, ప్రజా రవాణా వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఆయన తార్నాక నుంచి జూబ్లీహిల్స్ వరకు మెట్రోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. వ్యక్తిగత కార్ల వాడకాన్ని తగ్గించి, మెట్రో, బస్సుల వంటి ప్రజా రవాణా వ్యవస్థలను ఉపయోగించడం ద్వారా దేశంపై పడే ఆర్థిక భారాన్ని (ఇంధన దిగుమతులు) తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించి, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించవచ్చని తెలిపారు. మెట్రోలో ప్రయాణికులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆయన, ప్రధాని మోదీ 'బాధ్యతాయుత జీవన విధానం' గురించి వివరించారు. అలాగే 'వోకల్ ఫర్ లోకల్' నినాదంలో భాగంగా స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "దేశం కోసం.. భవిష్యత్తు కోసం.. మనందరి బాధ్యత" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



## రామ్ చరణ్, బుచ్చిబాబు లాంగ్ డ్రైవ్... ఇద్దరి మధ్య ఫన్నీ మూమెంట్స్



పెద్ది ప్రమోషన్స్ ఊపందుకుంటున్నాయి. తాజాగా హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు లాంగ్ డ్రైవ్‌కు వెళ్లారు. చెర్రీ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం తెరకెక్కింది. ఈ సినిమా వచ్చే నెల 4వ తేదీన విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రచారంలో జోరు పెంచింది. ఇందులో భాగంగా రామ్ చరణ్, బుచ్చిబాబు కలిసి లాంగ్ డ్రైవ్‌కు వెళ్ళారు. ఈ సమయంలో వారు 'పెద్ది' చిత్రం విడుదల, ట్రైలర్ విడుదల గురించి మాట్లాడుకున్నారు. బిజీ షెడ్యూల్‌లో తనను రామ్ చరణ్ డ్రైవ్‌కు తీసుకువచ్చాడని బుచ్చిబాబు పేర్కొన్నారు. ఇందుకు రామ్ చరణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. అయితే సినిమా కచ్చితంగా ఎప్పుడు విడుదలవుతుందో చెప్పాలని రామ్ చరణ్ అడగడంతో, బుచ్చిబాబు స్పందిస్తూ, జూన్ 4న థియేటర్‌లలోకి వస్తుందని అన్నారు. ట్రైలర్ కూడా ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని రామ్ చరణ్ అడగ్గా... ఈ నెల 18న విడుదల చేస్తామని బుచ్చిబాబు సమాధానం చెప్పారు. పక్కాగా విడుదల చేస్తారా? అని రామ్ చరణ్ మరోసారి ప్రశ్నించగా, తప్పకుండా విడుదల చేస్తామని స్పష్టం చేశారు. బుచ్చిబాబు మాట్లాడుతూ, పెద్ది సినిమా చాలా బాగుంటుందని అన్నారు. ఇద్దరం ఎంతో మనసు పెట్టి దీనిని పూర్తి చేశామని అన్నారు. రామ్ చరణ్ పెద్ద స్టార్, ఆయన వద్దకు 'పెద్ది' వంటి మంచి కథతో వెళితే వెంటనే అంగీకరించారని తెలిపారు.

## 'రాంబుజ్జి'కి హాయ్ చెప్పండి... 'పెద్ది' నుంచి మరో గ్లింప్స్ వీడియో రిలీజ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' నుంచి చిత్రబృందం కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి వచ్చిన ఈ కొత్త అప్‌డేట్ సోషల్ మీడియాలో అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రంలో 'రాంబుజ్జి' అనే శక్తివంతమైన పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ నటిస్తుండడం తెలిసిందే. తాజాగా ఈ పాత్రకు సంబంధించి గ్లింప్స్ వీడియోను చిత్ర బృందం సోషల్ మీడియాలో పంచుకుంది. "రాంబుజ్జికి హాయ్ చెప్పండి" అంటూ క్యాప్షన్ కూడా పెట్టింది. 'మిర్జాపూర్' వెబ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన దివ్యేందు 'పెద్ది'లో తనదైన శైలిలో నటించినట్టు గ్లింప్స్ చెబుతోంది. "ఇక అసలు ఆట మొదలవ్వబోతోంది" అంటూ చిత్రబృందం పోస్ట్ చేయడంతో ప్రమోషన్స్‌లో వేగం పుంజుకుంది. సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న విడుదల చేయనున్నట్లు తెలిపారు. రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, బొమన్ ఇరానీ, జగపతి బాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు సినిమాటోగ్రఫీ, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. వేసవి కానుకగా జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలయ్యే ఈ సినిమా కోసం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## పవన్ కొత్త సినిమాలకు లాంగ్ బ్రేక్ తప్పదా?



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైనస్ శస్త్రచికిత్స తర్వాత వేగంగా కోలుకుంటున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి ప్రధాని మోదీ వచ్చినప్పుడు ఆయన చాలా యాక్టివ్‌గా కనిపించారు. ఇప్పటికే పాలనాపరమైన విధులను కూడా ప్రారంభించారు. అయితే, ఆయన మళ్లీ సినిమాల్లోకి ఎప్పుడు వస్తారు అనే విషయంపై మాత్రం ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. కోలుకుంటున్న సమయంలో పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నట్లు తెలుస్తోంది. గతంలో సినిమా షూటింగ్స్ సమయంలో తగిలిన పలు గాయాలను ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేయడం వల్లే ఇప్పుడు కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో, ఆయన ఆరోగ్యం పూర్తిగా స్థిరపడకముందే మళ్లీ బిజీ షూటింగ్ షెడ్యూల్స్‌లోకి వెళ్లడం సురక్షితం కాదని ఆయన సన్నిహితులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా పవన్ పై భారీ రాజకీయ, పరిపాలనా బాధ్యతలు ఉన్నాయి. నిరంతర సభలు, సమీక్షా సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనల వల్ల ఆయనపై రోజువారీ ఒత్తిడి ఎక్కువగా ఉంటోంది. ఈ క్రమంలో సుజిత్, సురేందర్ రెడ్డి వంటి దర్శకులతో తదుపరి ప్రాజెక్టుల గురించి చర్చలు జరుగుతున్నప్పటికీ, షూటింగ్స్ ఎప్పుడు మొదలవుతాయనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతానికి పవన్ కు పూర్తి విశ్రాంతి అవసరమని, ఆ తర్వాతే సినిమాలపై ఒక పద్ధతి ప్రకారం ప్లాన్ చేసుకోవాలని ఆయన సన్నిహిత వర్గాలు సలహా ఇస్తున్నాయి. ప్రభుత్వం, పాలనకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ఒకటి లేదా రెండు సినిమాలను పూర్తి చేయాలనే ఆలోచనలో ఆయన ఉన్నట్లు సమాచారం. అయితే, ఇవన్నీ రాబోయే నెలల్లో ఆయన ఆరోగ్యం ఎంత త్వరగా మెరుగుపడుతుంది అనే దానిపైనే ఆధారపడి ఉంటాయి.

## అప్పుడు ఓకే.. మరి ఇప్పుడేమైంది జాన్వీ?

హీరోయిన్ జాన్వీ కపూర్ ప్రస్తుతం బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అతిలోక సుందరి శ్రీదేవి కుమార్తెగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఆమె, పాన్ ఇండియా రేంజ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకునే దిశగా ముందుకెళ్తున్నారు. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. దేవర ప్రమోషన్స్ లో చురుగ్గా పాల్గొన్న జాన్వీ.. ఇప్పుడు పెద్ది విషయంలో ఎందుకు సైలెంట్ గా ఉన్నారనే ప్రశ్న వినిపిస్తోంది. 2018లో బాలీవుడ్ లో ధడక్ సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, మొదట్లో గ్లామర్ పాత్రలతో ఆకట్టుకున్నా.. తర్వాత యాక్టింగ్ కు స్కోప్ ఉన్న కథలను కూడా ఎంపిక చేసుకుంటూ వచ్చారు. ఈ క్రమంలోనే ఆమె టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది దేవర సినిమాతోనే. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కిన ఆ చిత్రంలో తంగం అనే పల్లెటూరి అమ్మాయి పాత్రలో కనిపించారు. దేవర పార్ట్-1లో జాన్వీ పాత్రకు స్క్రీన్ స్పేస్ తక్కువగా ఉన్నప్పటికీ.. ఆమె కనిపించిన పాటలు మాత్రం ఫుల్ వైరల్ అయ్యాయి. ముఖ్యంగా చుట్టమల్లే, దావూదీ పాటల్లో ఎన్టీఆర్ తో ఆమె కెమిస్ట్రీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. అంతేకాదు, కథ పరంగా అసలు డ్రామా దేవర పార్ట్-2లో ఉంటుందని స్వయంగా జాన్వీ చెప్పడం కూడా అప్పట్లో ఆసక్తి పెంచింది. చాంజవతీఅంవవవత్ అయితే సినిమాకు ముందు జరిగిన ప్రమోషన్స్ లో మాత్రం జాన్వీ యాక్టివ్ గా



కనిపించారు. ముంబై ట్రైలర్ లాంచ్ నుంచి చెన్నై ప్రెస్ మీట్ వరకు వరుస కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బాలీవుడ్ ప్రేక్షకులకు సినిమాను దగ్గర చేయడానికి ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. చెన్నై ఈవెంట్ లో తమిళంలో మాట్లాడి సర్ప్రైజ్ చేశారు. మొత్తంగా దేవర ప్రమోషన్స్ లో ఆమె కీలక పాత్ర పోషించారనే చెప్పాలి. ఇప్పుడు అదే జాన్వీ.. తన రెండో తెలుగు చిత్రం పెద్ది విషయంలో మాత్రం కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా రూపొందిస్తున్న ఆ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో జాన్వీ అచ్చియ్యమ్మ అనే పవర్ ఫుల్ రోల్ లో కనిపించనున్నారు. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ ఉన్న కుటుంబానికి చెందిన ధైర్యమైన అమ్మాయిగా కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, చికిరి చికిరి పాటలో జాన్వీ పూర్తిగా పల్లెటూరి అమ్మాయి లుక్ లో కనిపించారు. అందుకే సినిమా ఆమెకు నటిగా మరింత గుర్తింపు తీసుకురావొచ్చనే అభిప్రాయం కూడా ఉంది. అయితే సినిమా విడుదలకు ఇంకా దాదాపు 20 రోజులు మాత్రమే ఉండగా.. ఇప్పటివరకు జాన్వీ ప్రమోషనల్ ఈవెంట్లలో కనిపించలేదు. సోషల్ మీడియాలో కూడా పెద్దగా సందడి చేయడం లేదు. పెద్ది పాన్ ఇండియా చిత్రం కావడంతో.. బాలీవుడ్ మార్కెట్ పరంగా జాన్వీ ప్రమోషన్స్ కు రావడం సినిమాకు ప్లస్ అవుతుందని అభిమానులు భావిస్తున్నారు. దీంతో దేవర సమయంలో ఫుల్ యాక్టివ్ గా కనిపించిన జాన్వీ.. ఇప్పుడు ఎందుకు సైలెంట్ గా ఉన్నారనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. అయితే మూవీ రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో త్వరలోనే ఆమె ప్రమోషన్స్ లో పాల్గొనే అవకాశం ఉంది. మరి లాస్ట్ స్టేజ్ లో ప్రమోషన్స్ లో జాన్వీ ఎంతవరకు యాక్టివ్ గా కనిపిస్తారో చూడాలి.

## ఆయిషా శర్మ గ్లామర్ డోస్.. కుర్రాళ్లకు ఫుల్ ట్రీట్!

బాలీవుడ్ భామ నేహా శర్మ సోదరిగా పరిచయమైన అయిషా శర్మ, ఇప్పుడు తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. కేవలం మ్యూజిక్ వీడియోలకే పరిమితం కాకుండా, సోషల్ మీడియాలో తన గ్లామర్ పవర్ చూపిస్తూ ఫాలోయింగ్‌ను విపరీతంగా పెంచుకుంటోంది. తాజాగా వెకేషన్‌లో ఆమె దిగిన హాట్ ఫోటోలు నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. వేసవి తాపాన్ని మరింత పెంచేలా ఆయిషా చేసిన ఈ గ్లామర్ షో ఇప్పుడు కుర్రాళ్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.

**వెకేషన్ ఫోటోలతో సెగలు పుట్టిస్తోంది:**


ఆయిషా శర్మ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటుందో మనందరికీ తెలిసిందే. తాజాగా ఆమె తన వెకేషన్ నుంచి కొన్ని ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ ఫోటోల్లో ఆయిషా మోనోకినీ ధరించి తన అందాలను ఆరబోస్తూ కనిపించింది. సముద్రపు ఒడ్డున ప్రకృతిని ఆస్వాదిస్తూనే, తన హాట్ లుక్స్‌తో ఇంటర్నెట్‌లో సెగలు పుట్టిస్తోంది. ఈ వేసవి కాలంలో ఆమె షేర్ చేసిన ఈ ఫోటోలు చూస్తుంటే కుర్రాళ్లకు చెమటలు పట్టడం ఖాయం అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

**సోషల్ మీడియాలో పెరిగిన క్రేజ్:**

కెరీర్ ప్రారంభంలో నేహా శర్మ సోదరిగానే అందరికీ తెలిసినా, ఇప్పుడు ఆయిషా తనకంటూ ఒక సొంత ఫ్యాన్ బేస్‌ను క్రియేట్ చేసుకుంది. సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే, నిత్యం ఫిట్‌నెస్ మరియు గ్లామర్ ఫోటోషూట్‌లతో వార్తల్లో నిలుస్తోంది. ఆయిషాకు ఫిట్‌నెస్ అంటే చాలా ప్రాణం, అందుకే ఆమె బాడీ ఎప్పుడూ పర్‌ఫెక్ట్ షేప్‌లో ఉంటుంది. ఆ పర్‌ఫెక్ట్ ఫిగర్‌తో ఆమె చేసే గ్లామర్ అటాక్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

**మ్యూజిక్ వీడియోల నుంచి సినిమాల వరకు:**

ఆయిషా శర్మ కేవలం ఫోటోలకే పరిమితం కాకుండా పలు మ్యూజిక్ వీడియోల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే కొన్ని బాలీవుడ్ చిత్రాల్లో కూడా మెరిసింది. సినిమాల పరంగా బిజీగా ఉంటూనే, తన ఫాలోవర్లను అలరించడంలో ఎప్పుడూ ముందుంటుంది. ఇక ఆయిషా స్టైల్ మరియు ఆమె డ్రెస్సింగ్ సెన్స్ చాలా డిఫరెంట్‌గా ఉంటాయి. అందుకే ఆమె ఏ ఫోటో పెట్టినా అది క్షణాల్లో వైరల్ అయిపోతుంది. తాజాగా షేర్ చేసిన మోనోకినీ ఫోటోలు కూడా అదే రేంజ్‌లో దూసుకుపోతున్నాయి.



**ఫ్యాన్స్ కు ఫుల్ విందు:**

ఆయిషా శర్మ షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. గ్లామర్ డోస్ పెంచి కుర్రాళ్లకు ఫుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పవచ్చు. భవిష్యత్తులో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో ఆమె వెండితెరపై మెరవాలని అభిమానులు కోరుకుంటున్నారు. గ్లామర్ మరియు టాలెంట్ ఉన్న ఈ బ్యూటీకి ఏదైనా పెద్ద హిట్ తగిలితే స్టార్ హీరోయిన్ అవ్వడం ఖాయం. అప్పటి వరకు ఆయిషా ఇచ్చే ఈ గ్లామర్ ట్రీట్‌ను ఎంజాయ్ చేయాల్సిందే!

